31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 01 అక్టోబర్ 2025 | పేజీలు : 8

## స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 30 :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల ను పకడ్బందీగా,ప్రశాంతంగా నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీపీ తెలిపారు.అక్టోబర్ 9న

2లో

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ



- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 30 :** జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ, సాధారణ ఎన్నికల నిర్వహణకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందేనన్నారు. రెండు విడతలలో స్థానిక

2లో

### ముస్లిం మహిళల

## ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా ప్రభుత్వ చర్యలు

- మంత్రులు పొన్నం, వివేక్ లతో కలిసి కుట్టుమిషన్ల పంపిణి
- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 30 :** రాష్ట్రంలో ముస్లిం మహిళల ఉపాధి అవకాశాలను విస్తరించి ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలుతీసుకుంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. నిరు పేద ముస్లిం మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనితెలిపారు.మంగళవారం జూబ్లీహిల్స్ రహ్మత్‌నగర్‌లో ముస్లింమహిళలకుకుట్టుమిషన్ల ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ లతో కలిసిపంపిణిచేశారు.రాష్ట్ర వ్యాప్తంగా42,230 కుట్టుమిషన్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు, ఇప్పటివరకు10,490 మహిళల కు మిషన్లు అందజేశామన్నారు.కుట్టు మిషన్ పథకం మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు కుటుంబ భద్రతకు దోహదం చేస్తుందని మంత్రి తెలిపారు. ఇటీవల ప్రారంభించిన ఇందిర మ్మ మైనారిటీ మహిళాయోజన కింద వితంతువులు, విడాకులు పొందినవారు,అనాథలు,ఒంటరి మహిళలకు 50,000 ఆర్థిక సాయంఅందజేస్తున్నట్టు,అలాగే "రేవంతన్నాకా సహారా" పథకం ద్వారా ముస్లిం ఫకీర్,దూదేకుల వర్గాలకుఒక్కొక్కరికి1లక్షగ్రాంటు తో మోపెడ్ వాహనాలు అందజేస్తున్నట్టు తెలిపారు. తుర్కాకాషా ముస్లింలకు టూల్‌కిట్లు 1,500 మందికి 15 కోట్లు,అనాథ,సెమీ ఆర్ఫన్ ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్ల కు ల్యాప్‌టాప్‌లు 2,000 మందికి 10కోట్లు,పేదమైనారిటీ బాలిక లకు స్కూటర్లు 1,250 మందికి

2లో

### హుజురాబాద్ గడ్డపై

## మరోసారి గులాబీ జెండా ఎగరవేస్తాం

- 42% బీసీ రిజర్వేషన్ కి మా పార్టీ ఎప్పుడో మద్దతు తెలిపింది
- రైతుకు యూరియా బస్తాలు అందించని ప్రభుత్వానికి ఓట్లు అడిగే అర్హత లేదు
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ సిద్ధం
- జర్నలిస్టుల నివేషణ స్థలాలు అడ్డుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 30 :** రాబోయే అన్ని ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో మరోసారి బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. మంగళవారం హుజరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రతిపాదన పెట్టారని, బిసి రిజర్వేషన్కు తమ సంపూర్ణ మద్దతు కూడా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున

2లో

## నిస్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

- కలెక్టర్ హరిత
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులకు ఎంసీసీపై శిక్షణ



**చురకలు ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 30 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్( ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై వివరించారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు.సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షర్ఫుద్దీన్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి మాతాగా అమ్మవారి దర్శనం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, సెప్టెంబర్ 30 :** గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిదో రోజు శ్రీ దుర్గ దేవి మాత అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఎరుపు రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన పులిహోర, పెసర గారెలు నైవేద్యం సమర్పించారు. బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో సప్తశతి పారాయణం, దుర్గ సూక్త హవనం పూజలు చేశారు. సాయంత్రం కుంకుమార్చన పూజలు, అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్, ఆకాష్, పవన్, పెద్దయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి), సెప్టెంబర్ 30 :** మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలని మక్కాలో ప్రార్థనలు చేసిన ముజాహిద్ హుస్సేన్



**చురకలు విలేఖరి,హుజురాబాద్, సెప్టెంబర్, 30 :** సౌత్ అరేబియా లోని మక్కా షరీఫ్ లో మరియు మదీనా లో అందరి కోసం అందరూ ఆరోగ్యం గారు సుఖ సంతోషాలతో చిరునవ్వు లతో కుటుంబ సభ్యులందరూ బాగుండాలని ప్రతి ఒక్కరి తల్లి తండ్రుల కొడుకులు తల్లి తండ్రి మంచిగా చూసుకోవాలి వారికి ఎటువంటి ఇబ్బందులు రావద్దని అందరం అన్న తమ్ముల్లాగా కలిసి మెలిసి గంగా జమున తహసిబు గా కలిసి మెలసి ఉండాలని అల్లాను ప్రార్థించిన అందరూ చదివినవారికి ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు దొరకాలి కూడా సంతోషంగా ఉండాలి తల్లిదండ్రులను కూడా సంతోషం పెట్టాలి మదీనాలో మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రత్యేక ప్రార్థనలు చేసినారు మంచిగా చదివిన వారికి ప్రభుత్వం ఉద్యోగాలతో పాటు వివిధ ప్రవేట్ కంపెనీలలో ఉద్యోగాలు వారికి దొరకాలని ఎవరు కూడా నిరుద్యోగులుగా ఉండకూడదు అని చదివి ఉన్నవారికి ఏదో ఒక పని మీద తను తన కుటుంబాన్ని పోషించుకునేలాగా అతను ఉండాలని అందరూ బాగున్నప్పుడే దేశం కూడా బాగుంటుంది అందరూ భారతదేశం లో అన్న తమ్ముల్లా గా కలిసి మెలిసి ఉన్నట్టు చూడాలని అల్లాను ప్రార్థించెను మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



**మొదటి పేజీ తరువాయి...**ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు.కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అనుభవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఈ సెల్ కమీషనరేట్ వ్యాప్తంగా అధికారులకు సమన్వయకర్తగా వ్యవహరిస్తుందన్నారు.అతి త్వరలో 6 అంతర్-జిల్లా చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల నేరస్థులను, రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు.సరైన ఆధారాలు లేకుండా 50,000 కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే అట్టి మొత్తాన్ని సీజ్ చేయాలని సీపీ ఆదేశించారు.నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు.రానున్న దసరా పండుగ సందర్భంగా కమీషనరేట్ వ్యాప్తంగా రామ్ లీలా మైదానాలు మరియు దేవి నిమజ్జనం కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, రాజకీయ అల్లర్లు జరగకుండా నివారించడానికి అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**మొదటి పేజీ తరువాయి...** సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 10 మండలాలు, రెండవ విడుదల 10 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయన్నారు.పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుం దన్నారు.ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంపిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ,గుర్తుల కేటాయింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు.పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల,విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికా రులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జెడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మోహన్,జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరవేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** పోటీ చేసే అభ్యర్థికి తాను పూర్తిస్థాయి అండగా ఉండి గెలిపించుకుంటానని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హుజురాబాద్ లోని 107 గ్రామపంచాయతీలు రెండు మున్సిపాలిటీలను వందల కోట్లు వెచ్చించి అద్భుతంగా తీర్చిదిద్దారని, హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులని వారికి ఏ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగిందో తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు.కెసిఆర్ హయాంలో రైతులు చాలంగా ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను నడిరోడ్డుపై నిలబెట్టిందన్నారు. రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించని ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కూడా లేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏ ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వెళ్తారు చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన నియోజకవర్గానికి బాకీ ఉన్న మొత్తాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉన్న బాకీ కార్డును కూడా ప్రజలకు అందిస్తా మన్నారు. హుజురాబాద్ జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని, జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎన్నికల కోసం ముందస్తుగా ఈనెల 4వ తేదీన ఉదయం వీణవంక సాయంత్రం హుజురాబాద్ మండలాల నాయకులతో సమావేశం ఉంటుందని అన్నారు. అలాగే 5వ తేదీన ఉదయం ఇల్లంతకుంట సాయంత్రం జమ్మికుంట సమావేశం ఉంటుందని, ఆరవ తేదీన ఉదయం కమలాపూర్ మండల నాయకులతో సమావేశం ఉంటుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా ప్రభుత్వ చర్యలు




**మొదటి పేజీ తరువాయి...**

12.50 కోట్లు,దివ్యాంగ మైనారిటీలకు రిమోట్ ట్రైసైకిళ్లువెయ్యి మందికి 5 కోట్లు, ఎంబిబిఎస్,బిడిఎస్, లా,పట్టభద్రులకు ఒక్కొక్క రికి 2 లక్షలఆర్థికసాయం వెయ్యి మందికి 20 కోట్లు,మైనారిటీ డ్రైవర్లకు గూడ్స్ క్యారియర్ వాహనాలు 530 మందికి 26.50 కోట్లు, అందజేసే పథకాలను ప్రారంభించా డానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. 2025-26 సం,లో ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు వంటి మైనారిటీల సంక్షేమ పథకాలకు మొత్తం 756 కోట్లు కేటాయించామని మంత్రి వివరించారు.ఈ కార్యక్ర మంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, మీర్జా రహ్మత్ బేగ్, మైనారిటీ కార్పో రేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఎంపీ అనిల్ కుమార్, అజారుద్దీన్, కాంతి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ్యాలి

**-ఇబ్రహీంపట్నం తహసిల్ కార్యలయం లో రైతుల వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (30) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెక్కజోన్న కోనుగోలు కేంద్ర లను ఎర్పాటు చేయ్యలని మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల రైతు ఐక్యవేదిక అధ్వర్యంలో ఇబ్రహీం పట్నం మండల డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఖరీఫ్ మొక్కజొన్నపంట కోతలు అయి పోయయని,రైతులు మొక్క జొన్న పంట అమ్ముకునేందుకు ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలు అందుబాటులో లేనందున దళారులకు అమ్మవలసి వస్తుదని, దళరులు అందినకాడికి దోచుకుం టున్నారని,ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రుపాయలు 2 వేల 4వందలు అయితే దళారులు రుపాయలు18 వందలనుండి 19 వందల వరకు రైతుల దగ్గర నుండి కోంటున్నారని, కావునా ఒక్కో రైతు వెలల్లో నష్టపోతున్నారని వెంటనే ఉన్నత అదికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కోనుగోలు కేంద్రలు ఎర్పాట్లు జరిగేలా చుడలని కోరారు.
ఈకార్యక్రమంలో రైతు వేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ బద్దం గోఫి,మాజీ కోప్షన్ సభ్యులు ఎలేటి చిన్న రెడ్డి, మాజీ సహకారసంఘ చైర్మన్ అబ్బటి రాజరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గుడ రాంరెడ్డి, రైతులు తిగల శ్రీధర్ రెడ్డి, సుంకె రాజశేఖర్,బద్దం శ్రీనివాస్ రెడ్డి, గురిజెల రమేష్ రైతు ఐక్య వేదిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ నిమజ్జనంకు ఏర్పాట్లు చేయాలి

**-ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (30) :** బతుకమ్మ పండుగ సందర్భంగా, నిమజ్జనంకు ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల ఎంపిడిఓ మహమ్మద్ సలిం అన్నారు.మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండా పుర్,వర్షకోండ,డబ్బ,ఎర్రాపుర్, అమ్మకపెట్, డబ్బ,ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో స్దానిక గ్రామపంచాయతీ కార్యదర్శులతో కలిసి బతుకమ్మ ఘట్‌లను మంగళ వారం పరిశీలించారు.ప్రజలు సౌకర్య వంతంగా పండగ నిర్వహించు కోవ డానికి నిమజ్జన ప్రదేశాలలో తగిన ఏర్పాట్లు గ్రామాలలో బతుకమ్మ పండుగ నిమజ్జనం ప్రదేశాలు,మహిళలు గ్రామాలలో బతుకమ్మ అడే ప్రదేశ కుడలల్లో వెంటనే సరిపడా లైట్లతో సక్రమమైన శానిటేషన్ ఏర్పాట్లను



చేయలని పంచాయతీ కార్యదర్శులను సుచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# సిద్ధి రాత్రి రూపంలో అమ్మవారు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామలిం గేశ్వరాయలంలో ప్రతిష్ఠిత శారదామాత మంగళ వారం సిద్ధి రాత్రి దేవి రూపంలో దర్శనమిచ్చింది. దుర్గా మాత నవమ శక్తి సిద్ధి రాత్రి నామంతో ప్రసిద్ధి. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకమ్య, ఈశిత్వ, వశిత్వ అని అష్ట సిద్ధుల పేర్లు. దేవీ పురాణానుసారం శివుడు సిద్ధిరాత్రి కృప వల్ల ఈ అష్ట సిద్ధులు పొందినట్లు, అర్థ శరీరం దక్కి, శంకరుడు అర్ధనారీశ్వరుడు అయినట్లు కథనం. దక్షిణ పైచేయిలో గద, కింది చేతిలోచక్రం, వామ పై చేతిలో కమలం, ఎడమ కింది చేతిలో శంఖం కలిగి, సింహ వాహనంపై ఉండే దేవి



శుభముల ఫల దాయినిగా, నవమ దినం నాడు సిద్ధి రాత్రి దేవిగా ఆరాధించడం సంప్ర దాయం. నవదుర్గలలో సిద్ధి రాత్రి దేవి మహా శక్తి



సంపన్నురాలై పారలౌకిక కామలన్నింటినీ సిద్ధింప చేయగలదని, ఆదేవిని ఉపాసించడం వల్ల సకల పాపాలు మటుమాయమై పోతాయనే భక్తుల విశ్వాసం. ఈనేపథ్యంలో సిద్ధి రాత్రి మాతృ ధ్యాన, స్మరణ, పూజ, ఆరాధన వల్ల సకల శుభాలు కలుగు తాయనే విశ్వాసంతో అమ్మవారిని అందుకు అనుగుణంగా అలంకరించి, పూజలు నిర్వహించగా వేలాది మంది భక్తులు తన్మయత్వంతో ప్రార్థించారు. దేవస్థానం ఇఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు, సిబ్బంది ఏర్పాట్లు గావించారు. శరన్నవరాత్రి వేడుకలలో అంతర్భాగంగా స్థానిక నర్మదేశ్వర మందిరంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజా దులను నిర్వహించారు. నవ దుర్గ సేవా సమితి, మహా శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి

**చురకలు విలేకరి, బీర్పూర్, సెప్టెంబర్ 30 :** సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారిని మంగళవారం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహణ కమిటి సభ్యులు, అర్చకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.



## సాధబైనామ ధరఖాస్తుదారుల భూపరిశీలన



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, వేములకుర్తి, ఫకిర్ కోండాపుర్,బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్, అమ్మకపెట్, ఇబ్రహీంపట్నం గ్రామలలో మంగళవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు రమేష్, రేవంత్ రెడ్డి లు,జిపిఓ శ్రీనాథ్,రాజేశ్, తిరుపతి,శ్రీధర్, లక్ష్మణ్ లతో కలిసి గ్రామలలో 2020 సవత్సరం లో సాధబైనామ దరకాస్తులు చేసుకున్న వారిని కలిసి భు యాజమాన్యం హక్కు పత్రలు,సాదబైనమాలను పరిశిలించి క్షేత్రస్దాయిలో భుములను పరిశీలించారు. డివిజన్ పరిదిలో ఆర్డీవో కార్యలయం లో గ్రామలవారిగా ప్రజాకోర్టు ను ఆర్డీఓ సమక్షంలో చేసి అరుహులైన లబ్ధిదారులకు పుర్తి హక్కుల తో కుడిన పాసుబుక్ లు అందించనున్నట్టు రెవెన్యూ అదికారులు తెలిపారు.

## కోడు కూసింది ముసుగు పడింది





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (30) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం స్దానిక ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయటం తో మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, వేములకుర్తి, ఫకిర్ కోండాపుర్,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్, అమ్మకపెట్, ఇబ్రహీంపట్నం గ్రామలలో పంచాయతీ కార్యదర్శులు మండల ఎన్నికల అదికారి మహమ్మద్ సలిం ఆదేశాల మేరకు గ్రామాల్లోని శిలాఫలకాలు, ప్రచార సాధనాలు, ప్రభుత్వాలకు సంబంధిత క్యాలెండర్లు, జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు.గోడలపై ఉన్న ప్రచారలను సున్నం వేసి ముసివేశారు. మండలంలో ఎన్నికల కోడ్ అప్రమత్తంగా అమలు చేస్తామని మండల ఎన్నికల అదికారి సలిం తెలిపారు.

## నేడు పిహెచ్సిలో ప్రత్యేక క్యాంపు

**చురకలు విలేకరి, బీర్పూర్, సెప్టెంబర్ 30 :** సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి శ్వాశక్తి సరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేడు ప్రత్యేక నిపుణులతో వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పెడియట్రిక్స్, ఎండి జనరల్ మెడిసిన్, గైనాకాజిస్టో స్పెషలిస్ట్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించనున్నారు. సారంగాపూర్, బీర్పూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని వైద్య సదుపాయాలు వినియోగించుకోవాలని వైద్యాధికారి రాధారెడ్డి కోరారు.

# ఊరుకోతీరు మూడురోజుల పాటు సద్దుల బతుకమ్మ

**-గాంధీ జయంతి రోజు దసరా,చుక్క ముక్కకు ఇబ్బంది**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం సద్దుల బతుకమ్మ మంగళవారం జరుపుకోవాలని ఉత్తర్వులు జారిచేసినప్పటికి,వివిధ ప్రాంతా ల్లో వేరువేరుగా సోమ, మంగళ, బుధవారాల్లో మూడు రోజుల పాటు సద్దులబతుకమ్మపండుగ ను జరుపుకొంటున్నారు. 30 న మంగళవారం కావడం గౌరమ్మ నుసాగనంపడంసరికాదని,కొన్ని గ్రామాల్లో ఒకరోజు ముందుగానే సోమవారం సద్దుల బతుకమ్మ పండుగనుజరుపుకోగా కొందరు మంగళవారం,మరికొన్ని ప్రాంతా ల్లోబుధవారంమహిళలు సద్దుల బ్రతుకమ్మ పండుగ జరుపుకోవ డానికి నిర్ణయించుకున్నారు.ఈ యేడు బ్రతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం నుండి వర్షాలు కురవ డంతో బతుకమ్మ సంబరాలకు అడ్డంకి మారడంతో, మంగళ వారం కాకుండా బుధవారం పండుగ జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు.దీనితో రాష్ట్రంలో సద్దుల బతుకమ్మ పండుగ 3,రోజులపాటు ప్రాంతా నికోతీరు జరుపుకునే పరిస్థితి ఏర్పడింది.బ్రతుకమ్మ పండుగ ఏరోజుజరుపుకోవాలనేసంధిగ్ధం తో వివిధ గ్రామాల్లో గ్రామపెద్దలు గ్రామసభలు నిర్వహించిమహిళ ల అభిప్రాయం మేరకు నిర్ణయా లు తీసుకొన్నారు.జిల్లాలోవివిధ మండలాల్లో బుధవారం పూల పండుగను జరుపుకోనున్నారు. ఇదిలావుంటే దసరా పండుగ కూడా గాంధీ జయంతి రోజు రావడంతోప్రజలుసంధిగ్ధం లో పడ్డారు.దశమితిథి అదేరోజు ఉండడంతోగురువారమే దసరా జరుపుకోవాల్సినపరిస్థితిఉంది.దసరా అంటేనే చుక్క, ముక్కకు ప్రాముఖ్యత,గాంధీ జయంతిని పురస్కరించుకొనిమద్య,మాసం షాపులు మూసివేయడంతప్పని సరి కావడంతో దసరా పండుగ జరుపుకోవడం ఇబ్బందిగా మారింది.మద్యం, మాంసం అమ్మకాలు జరిపితే చట్టరీత్యా చర్యలు తీసుకొనే పరిస్థితి,ఇలా దసరాపండుగకు గాంధీజయంతి అడ్డురాగా, బతుకమ్మ పండుగ కు వర్షం, మంగళవారం అడ్డంకి గా మారడంతో బతుకమ్మ, దసరా పండుగలు రెండు, మూడు రోజుల పాటు జరుపు కునే పరిస్థితి ఉంది.ఈ మధ్య ప్రతి పండుగరెండు రోజులపాటు జరుపుకునే సంఘటనలు చూస్తూనే ఉన్నాం.

# రైతులకు నాణ్యమైన సేవలందించడానికే పొలంబాట

**-టిజిఎన్పీడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 30 :** రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని, రైతులకు మరింత ఉత్తమ సేవలు అందించడానికి రైతుల సమస్యలను విని వారి సమస్యలను నేరుగా పరిష్కరించ డానికి రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యల పరిష్కార మార్గమే విద్యుత్ అధికారులు పోలం బాట కార్యక్రమమని టిజి ఎనిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పోలంబాట కార్యక్రమంలో భాగంగా ప్రమాద భరితంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్థంబాలు, మధ్య స్థంబాలు పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు లూజ్ లైన్లు 702, వంగిన స్థంబాలు 368 మధ్య స్థంబాలు 1512 వేయడం జరిగిందని పేర్కొన్నారు.24 గంటలు అందుబాటు లో ఉండే విధంగా 1912 టోల్ ఫ్రీ నెంబర్ తీసుకువచ్చామని, ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 లో సంప్రదించి సమస్యలను పరిష్కరించు కోవాలని కోరారు. రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్ కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (న) అన్ని తెలుగులో అందిస్తున్నాము. ఈ వివరాలు,రైతులకు వచ్చే ఎస్ఎంఎస్ (ఎస్ఎంఎస్) లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చున్నారు. రైతులకు అందించే మెటీరీయల్ లిస్ట్ పై వారికి పూర్తి స్పష్టత కలిగి ఉంటుంద న్నారు. రైతులకు ట్రాన్స్ఫార్మర్ల ఓవర్ లోడ్ సమస్యను తీర్చడానికి ఎక్కడైతే ఓవర్ లోడ్ అవుతున్న ట్రాన్స్ఫార్మర్లను ముందే గుర్తించి వాటి సామర్థ్యాన్ని పెంచి, ఓవర్ లోడ్ సమస్యను తీర్చుతున్నా మన్నారు.యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని, వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ ద్వారా చేపట్టడం జరిగిందని, డిపార్ట్మెంట్ పరంగా దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది తెలుసుకునే వెసులు బాటు ఎవరి దగ్గర పెండింగ్ ఉన్న దానికి గల కారణాలను అధికారులు సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ ( ఆన్ లైన్ )లో చూసుకునే వెసులు బాటు కల్పించామన్నారు. తద్వారా మంజూరు లో ఆలస్యం లేకుండా వేగంగా పారదర్శకంగా మంజూరు చేస్తున్నా మన్నారు.వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగు తుందని,లో వోల్టేజి సమస్య ఉండదన్నారు.కెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు.మోటార్లకు పెట్టుకున్న ఆటో స్టాటర్లను తొలగించండి....కెపాసిటర్లు పెట్టుకోండి.మోటార్ల జీవిత కాలాన్ని పెంచుకోండి అని తెలియజేస్తున్నా మన్నారు.ఎక్కడైతే ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతాయో వాటిని సంస్థ వాహనాల ద్వారా తీసుకొని వెళ్లి మరల రిపేర్ చేసి ట్రాన్స్ఫార్మర్లను తీసుకువెళ్లి పెట్టడం పూర్తిగా ఎన్పీడీసీఎల్ బాధ్యత తీసుకుందని,తమ సొంత వాహనాల ద్వారా తరలింపు ప్రక్రియ చేపడుతు న్నామని వివరించారు. అహర్నిశలు రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని,ఎక్కడ ఇబ్బందులు లేకుండా నిబ్బద్ధతో పనిచేస్తున్నామన్నారు.

## నూతన 11 కేవి బ్రేకర్‌ను ప్రారంభించిన ఎస్ఈ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 30 :** జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస సెక్షన్ పరిధిలో గల లక్ష్మీపూర్ సబ్ స్టేషన్లో అదనపు 11కేవీ బ్రేకర్ ను ను మంగళవారం జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులలో భాగంగా గత కాలంగా ఒకే బ్రేకర్ పై రెండు 11కేని ఫీడర్లు ఉండడం వల్ల విద్యుత్ అంతరాయం ఎక్కువ ఉండేదని, ప్రస్తుతం ఆ సమస్యని ఒక ఫీడర్ కు ఒక బ్రేకర్ ప్రతిపాదించి, నూతన బ్రేకర్ ఛార్జ్ చేసి విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించామన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులకు తిమ్మాపూర్, జాబితాపూర్ గ్రామాల వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ గంగారాం, ఏడిఈ జవహర్ నాయక్, ఇ.ఎల్.పి. రాజు, ఏఈ సుందర్, పొలాస విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 30 :** కోరుట్ల పట్టణంలోని శ్రీ దుర్గా దేవాలయం (కాలేజీ గ్రౌండ్) లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యాసాగర్ రావు దంపతులకు శాలువా కప్పి సత్కరించి తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణలో కూడా వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, దగ్గుల నర్సయ్య, గుడ్ల శీను, గెల్లే గంగాధర్, ఎక్కాల్ దేవి నవీన్, ఊరడి నరేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పల్లకిసేవ

**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**







**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో మంగళవారం భక్తులకు అమ్మవారు దుర్గ మాత గా దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు ,భక్తులు అమ్మవారికి వివిధ రకాల అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు, అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్పగంటి మహేష్ శర్మ నిర్వహించారు.పంచహారతులు, నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు. అమ్మవారి పల్లకిసేవ గ్రామ పురవీధుల్లో జరిగింది.మండపంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహాదారు రెడ్డవేన అజయ్ కుమార్,కార్యనిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు,భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ చెల్లించేలా చూడాలని మంత్రిని కోరిన డీలర్లు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 30 :** ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు బకాయిలుగా ఉన్న 6 నెలల కేంద్ర ప్రభుత్వ బియ్యం పంపిణీ కమీషన్ డబ్బులను వెంటనే చెల్లించ గలరని రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ను డీలర్లు కోరారు.ప్రతి నెలకు సంబంధించిన కమీషన్ అదే నెలలో చెల్లించవలసినదిగా,అలాగే కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన గౌరవ వేతనం 5000 రూ.లుకమీషన్ పెంపును,అమలు చేయవలసినదిగా, తెలంగాణ రాష్ట్ర పౌర,సరఫరాల శాఖా మాత్యులు,ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కి



రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు సెక్రటేరియట్లో కలసి వినతి పత్రం, సమర్పించడం జరిగింది.రాష్ట్రం లోని రేషన్ డీలర్లు సన్నబియ్యం పంపిణీని పూర్తి నిబద్ధత తో పారదర్శకంగా పనిచేస్తూ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, కుటుంబ పోషణలో చాలా కష్టాలను ఎదుర్కుంటున్నారని పేర్కొంటూ, గత ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు (6 నెలలు) కేంద్ర ప్రభుత్వ బియ్యం పంపిణీ కమీషన్ మొత్తాన్ని 6 నెలలుగా చెల్లించకపోవడంతో బతుకమ్మ,దసరా వంటి పండుగలు కూడా జరుపుకోలేని ధీనస్థితిలో డీలర్ల కుటుంబాలు ఉన్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డితో,మొరపెట్టుకోవడం జరిగింది.మినిష్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందన:-అనివార్యకారణాల వలన మీరు పంపిణీ చేసిన బియ్యం కమీషన్ డబ్బులను త్వరలోనే చెల్లిస్తామని అన్నారు.

# ఐసిడిఎస్ ఎక్టెన్షన్ ఆఫీసర్గా పాటి శ్రేష్ట

**-శ్రేష్టను అభినందించిన వివిధ పార్టీల నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 30 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు పాటి దేవయ్య ఆశావర్కర్ శోభ పెద్ద కూతురు పాటి శ్రేష్ట ఐ సి డి ఎస్ ఎక్స్టెన్షన్ గ్రేడ్ వన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించారు. గత ఏడాది జరిగిన గ్రూప్ 4 ఫలితాలలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు చదవాలనే తపనతో చదివి ఐసిడిఎస్ ఎక్స్టెన్షన్ గ్రూపు వన్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించడంతో సాదించడంతో ఆనందం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రేష్ట ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఐసిడిఎస్ లో ఉద్యోగం సాధించి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి రొద్ద రామచంద్రం, ఎడ్ల రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ బండారు బాల్రెడ్డి గొల్లపల్లి గ్రామ ప్రజలు, పలువురు మండల అధికారులు వివిధ పార్టీల నాయకులు శ్రేష్టను అభినందించారు,

# ఉత్తమ బతుకమ్మలకు చీరలు బహుమతి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 30 :** సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని. సోమవారం రాత్రి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని. 25 డివిజన్ చంద్రబాబు కాలనీలో బతుకమ్మ సంబరాల వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఉత్తమ బతుకమ్మ లకు ఆడపిల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు పెద్దింటి సుజాత మల్లేష్ చీరలను బహుమతిగా అందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సంస్కృతి సాంప్రదాయాలకు నిర్వచనం తెలిపేదే



బతుకమ్మ పండుగ అన్నారు. సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని ఆడబిడ్డలు వివిధ పూలతో అలంకరించుకున్న బతుకమ్మలను ఒకచోట చేర్చుకొని. చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పండుగ ను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ఆకర్షణీయంగా అలంకారం గా పేర్చిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మహిళలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి మల్లేష్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ తో పాటు బర్ల రవి , పురోహితులు జగదీశ్వర్, సప్తగిరి, లక్ష్మి, నాగమణి, సౌజన్య, దేవి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిధాత్రీ అలంకరణలో దుర్గా అమ్మవారు

**-దుర్గాష్టమి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 30 :**

నవదుర్గల్లో తొమ్మిదవ ఆఖరి రోజు అవతారం దుర్గా దేవి అలంకరణ. నవరాత్రుల్లో ఆఖరి రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి నాడు ఈ అమ్మవారిని పూజిస్తారు. సిద్ధి అంటే ఒక పని సిద్ధించడం, ధాత్రీ అంటే ఇచ్చేది. భక్తులు కోరుకున్న పనిని తీర్చే అమ్మవారు దుర్గా దేవి. ఇహ సుఖాలనే కాక జ్ఞానాన్నీ, మోక్షాన్నీ కూడా సిద్ధిధాత్రీదేవి ప్రసాదించగలదని భక్తుల నమ్మకం.తామర పువ్వులో కూర్చుని ఉండే సిద్ధిధాత్రీ దుర్గాదేవికి నాలుగు చేతులు ఉంటాయి. ఒక చేతిలో కమలం , మరో చేతిలో గద , ఇంకో చేతిలో సుదర్శన చక్రం , మరో చేతిలో శంఖం ఉంటాయి. ఈ అమ్మవారిని ఆరాధించేవారికి బ్రహ్మజ్ఞానం లభిస్తుంది అని పురాణాల్లో చెప్పబడినది. మానవులే కాక సిద్ధులు , గంధర్వులు , యక్షులు , అసురులు , దేవతలు కూడా సిద్ధిధాత్రీ దుర్గాదేవిని పూజిస్తారు. ఈమెను ఉపాసించేవారి కోరికలన్నీ సిద్ధిస్తాయి. అశ్వయుజ మాసం శు క్లపక్షం మొదటి తొమ్మిది రోజులను దసరా లేక దేవీ నవరాత్రులు అంటారు. ఈ తొమ్మిది రోజులలో చివరి మూడు



రోజులు దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి గా పేర్కొనబడినది.

## బిసి జనరల్ స్థానంపై బండారి గురి

**-హస్తం మీ నేస్తం నుండి బరిలోకి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 30 :** ఎల్లారెడ్డిపేట రెండవ ఎంపీటీసీ బిసి జనరల్ స్థానం కు కేటాయింపు జరుగగా ఈ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ బి పారం ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి ఆశిస్తున్నారు. గతంలో వార్డు మెంబర్ గా ఎల్లారెడ్డిపేట స్థానం నుండి పోటే చేసి 14 వ వార్డు నుండి గెలిచారు.ఆదే విధంగా ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేసి రైతుల సమస్యల కోసం కృషి చేశారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి గత 30 సంవత్సరాలనుండి వివిధ దినపత్రికలలో విలేఖరి గా పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేశారు. బండారి బాల్ రెడ్డి పేరుకు బదులుగా "విలేఖరి బాల్ రెడ్డి " గా పేరు సంపాదించారు.తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులోకి "ఇంటిగ్రెటెడ్ కూరగాయల మార్కెట్" తన ఎంపీటీసీ పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని బాల్ రెడ్డి అన్నారు.

## మంత్రి సహకారంతో స్వగ్రామం చేరిన మృతదేహం

**-నేడు కంచర్లలో అంత్యక్రియలు**

**-తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 30 : కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. ప్రత్యేక చొరవతో బెహ్రీన్ గల్ఫ్ దేశం నుండి స్వదేశానికి వచ్చిన వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామనికి వచ్చిన దేవోల్ల హన్మంత్ మృతదేహం. నేడు హన్మంత్, పార్థివ దేహానికి అంత్యక్రియలు.తన భర్త శవాన్ని త్వరగా ఇండియాకు తెప్పించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో దినసరి కూలి మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 30 :** రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం, కంచర్ల గ్రామం, ఒడ్డెర కాలనికి చెందిన ఫారెస్ట్ వాచర్ దినసారి కూలి దండుగుల చిన్న లస్మయ్య గుండె పోటుతో, ఈరోజు రాత్రి 2:45 నిముషాలకు, కరీంనగర్ మెడ్ కవర్ హాస్పిటల్ లో చనిపోవడం జరిగింది. మృతుడు లస్మయ్యకు, భార్య ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు.

## జిల్లా సరిహద్దులో పోలీసుల వాహన తనిఖీలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (30) :** స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికల కోడ్ అమల్లోకి రాగ మంగళవారం జగిత్యాల జిల్లా సరిహద్దు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ చెక్ పోస్ట్ వద్ద ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ సిబ్బంది తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో డబ్బులతో గానీ మద్యం తో గానీ రవాణా చేసినట్లయితే అట్టి డబ్బులు లేదా మద్యాన్ని సీజ్ చేయబడుతుందని ఎస్ ఐ అనిల్ సూచించారు.

# మిషన్ భగీరథ నీళ్లు మురికి నీటి కాలువ పాలు

**-సిబ్బంది డ్యూటీలో ఉండరు**
**-పంచాయతీ కార్యదర్శి పట్టించుకోడు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 30 :** మిషన్ భగీరథ నీళ్లు మురికి నీటి కాలువ పాలు అవుతున్న పంచాయతీ కార్యదర్శి పట్టించుకోడు సిబ్బంది డ్యూటీలో ఉండరు ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ తీరు ఇలా ఉంది. ఎల్లారెడ్డిపేట సినిమా టాకీస్ వెనుక గల వాటర్ ట్యాంకుకు మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటి పైపును సంపుకు బిగించి సంపు నిండిన వెంటనే ట్యాంకులోకి నీటిని పంపు ద్వారా పైకి ఎక్కిస్తారు. అలా కాకుండా



మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు వచ్చే నీటిని డైరెక్ట్‌గా వాటర్ ట్యాంకుకు వాటర్ వర్కర్ ఎక్కిస్తున్నారు. ట్యాంకు నిండిన వెంటనే డ్యూటీలో ఉన్న వర్కర్



గ్రామంలోని ఇండ్లకు సరఫరా అయ్యే నల్లా పైపుల ద్వారా నీటిని వదిలాలి డ్యూటీలో ఉన్న వర్కర్ ట్యాంకు వద్ద కాపలా లేకపోవడం వల్ల ట్యాంక్ నిండి పోయి నీరంతా మురికి కాలువలో వృధాగా కలిసిపోతున్నాయి. ఈ విషయాన్ని పలుసార్లు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌కు వివరించినప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల డ్యూటీలో ఉండే వర్కర్ ట్యాంక్ వద్ద కాపలాగా లేకపోవడం వల్ల మిషన్ భగీరథ నీళ్లన్నీ మురికి కాలువ పాలవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి వాటర్ వర్కర్‌ను ట్యాంక్ వద్ద కాపలాగా ఉంచి ట్యాంకు నిండి నీరంతా వృధాగా మురికి కాలువలో కలవక ముందే నీటిని ఇండ్ల వాటర్ కనెక్షన్ నల్లాలకు నీటిని సరఫరా చేసినట్లయితే వృధా కాకుండా ప్రతిరోజు మిషన్ భగీరథ నీరు ఎక్కువశాతం ప్రజలకు అందజేసినవారు అవుతారని అంటున్నారు.

### కాంగ్రెస్ సేవాదళ్ జెండాను ఆవిష్కరించిన

# జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్

**చురకలు ప్రతినిధి,హనుమకొండ సెప్టెంబర్ 30 :** జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు ప్రతినెల చివరి మంగళవారం రోజున జెండా పండుగ హనుమకొండ బాల సముద్రం నందు నిర్వహించారు. జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి



కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బొచ్చు చందర్ కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు నిట్టె బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు హనుమహా, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, పెద్దమ్మ గడ్డ మాజీ కార్పొరేటర్ హన్మకొండ రాజేందర్, పరకాల బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పల్లి రామస్వామి, పరకాల మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ధూమాల కిషోర్, బొచ్చు అనిల్, బొచ్చు రాజు, శ్రీధర్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**-ముగిసిన బతుకమ్మ పండుగ సంబురాలు**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి పట్టణంలో మంగళవారం సాయంత్రం నుండి రాత్రి వరకూ బతుకమ్మ పండగ ముగింపు వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనాదిగా ఆచరిస్తున్న వంశపారంపర్య పరంపరానుగత ఆచార నేపథ్యంలో,మంగళ వారం సాయంత్రం అత్యధిక సంఖ్యలో మహిళలు చద్దుల బతుకమ్మలను నదీ ప్రవాహంలో నిమజ్జనం గావించి ఘనంగా వీడ్కోలు పలుకడంతో ఈఏటి బతుకమ్మ సంబరాలు ముగి సాయి. తెలంగాణ గ్రామీణ సంస్కృతిని ప్రతిబిం బించే బతుకమ్మ పండగ ముగింపు కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు సుదూర ప్రాంతాలలో ఉంటున్న స్థానిక ఆడ పడుచులంతా పిల్లా పాపలతో తరలి వచ్చారు. నదీ తీరానికి చేరుకున్న మహిళలు జట్టు జట్లుగా విడిపోయి



బతుకమ్మలను వలయాకారాలలో పేర్చి సాంప్రదాయ పద్ధతులలో ఆటలాడుతూ, పాటలు పాడుతూ,పదంపాదం కలుపుతూ,చుట్టూ తిరుగుతూ అలౌకిక ఆనందంలో మునిగిపోయి తన్మయత్వంతో పరిసరాలను మరిచి పండగ జరుపుకున్నారు. తమవెంట తెచ్చుకున్న తినుబండారాలు పులిహోరాది ప్రత్యేక వంటకాలను ముందుగా బతుకమ్మలకు నివేదన మొనర్చి, సామూహికంగా ఆరగించారు. రాత్రి చాలాసేపు వరకూ కొనసాగిన సద్దుల బతుకమ్మ సంబరాల ముగింపుగా బతుకమ్మలను గోదావరి నదిలో వదిలి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ధర్మపురి పోలీసులు ఎలాంటి అవాంఛనీయాలు జరుగకుండా విస్తృత బందోబస్తు చర్యలు చేపట్టారు. పురపాలక సంఘం పక్షాన అదనపు విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ సంఘం భవనంలో మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సంప్రదాయ జానపద గీతాలతో వలయాకారంగా తిరుగుతూ ఆటలాడారు. అల్పాహారం స్వీకరించారు. ధర్మపురి 1981 ఎస్.ఎస్.సి కన్వీనర్ జక్కు రవీందర్ నేతృత్వంలో,మిత్ర బృందం సహకారంతో గోదావరి తీరాన ఆహ్వాన వేదిక ఏర్పాటు చేశారు. ఆకర్షణీయ బతుకమ్మలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఆహుతులు బహుమతులను ప్రదానం చేశారు. బ్రాహ్మణ సంఘం భవనంలో,వైశ్య సత్రంలోరాత్రి అల్పాహారం ఏర్పాటు చేశారు.



## స్థానిక ఎన్నికల కోసం సమన్వయ కమిటీ ఏర్పాటు

**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 30 :** వీణవంక మండల బి ఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీని మంగళవారం 17 మంది తో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ సిద్ధం ఉన్నామని అన్నారు.

## పార్టీ అవకాశం ఇస్తే జెడ్పిటిసి కైనా, ఎంపీటీసీ కైనా , సర్పంచ్ కైనా సై





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 30 :** భారతీయ జనతా పార్టీ అవకాశం ఇస్తే మహిళా జనరల్ స్థానం నుంచి ఎల్లారెడ్డిపేట మండల జెడ్పిటిసి సభ్యురాలిగా బిసి జనరల్ కు కేటాయించిన గొల్లపల్లి ఎంపీటీసీగా బిసి జనరల్ కు కేటాయించిన గొల్లపెల్లి సర్పంచ్ పదవికి పోటీ చేయడానికి ప్రజల మద్దతుతో సిద్ధమని బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ దంపతులు పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఆదేశాలకు కట్టుబడి పని చేస్తామని దాసరి గణేష్ దాసరి పూర్ణిమ దంపతులు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం పోరులో కోదండరాం గారి నాయకత్వంలో ఎల్లారెడ్డిపేట మండల జేఏసీ అధ్యక్షునిగా బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. రాచర్ల గొల్లపల్లి గ్రామపంచాయతీలో నాలుగవ వార్డు సభ్యునిగా పనిచేసి గ్రామ ప్రజల మన్ననలను పొందిన అనుభవం తనకు ఉందని గణేష్ తెలిపారు. పూర్ణిమ గ్రామపంచాయతీలోని 8వ వార్డు సభ్యులుగా పని చేసిన రాజకీయ అనుభవంతో ప్రజల మన్ననలను పొందింది. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా ప్రస్తుతం పనిచేస్తుంది.

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 30 :** స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు. ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9666234383కు సంప్రదించవచ్చన్నారు. అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూచ తప్పకుండ పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

**-అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 30 :** పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో ఆనందంగా గడపాలని అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ అన్నారు.పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారు లను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులు,కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈరోజు పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ఎస్ఐ,బి భాస్కర్ ఏఎస్ఐ, కె.రమేష్ ఏ ఆర్ ఎస్ ఐ, సిహెచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళు ,,కానిస్టేబుల్‌గా ఎంపికై అంచ లంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రిమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ......గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ , ఐ టీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజలపై అమ్మవారి కృపా కటాక్షం ఉండాలి

**-శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్**

**-సింగరేణి వర్క్ షాప్ దుర్గామాత కు ప్రత్యేక పూజలు**



**చురకను ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 30 :** శక్తి స్వరూపిణి దుర్గాదేవి అమ్మవారి కృపా కటాక్షం రామగుండం ప్రజలపై ఉండాలని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కోరారు. మంగళవారం గోదావరిఖని ఏరియాలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ వద్ద నున్న దుర్గాదేవి ఆలయం వద్ద రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిఎం లలిత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత ఆలయం వద్ద ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వ ర్యాలతో వర్ధిల్లాలని పూజలు చేపట్టారు. రామగుండం పారిశ్రామిక నగరాన్ని అన్ని రంగాల్లో సమృద్ధిగా అభివృద్ధి చేసేందుకు శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వేడుకున్నారు. బొగ్గు గని కార్మికుల, కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. అమ్మవారి కటాక్షం ఉంటే ఈ ప్రాంతాన్ని ఊహించని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం -1 డిప్యూటీ జిఎం జితేందర్ సింగ్, సీనియర్ నాయకులు మహంకాళి స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన మహేష్‌కు సన్మానం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, సెప్టెంబర్ 30 :** గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేష్ వ్యవసాయ శాస్త్రంలో పీఎచ్ డీ చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి అగ్రికల్చర్ లో డాక్టరేట్ పొందడం గర్వకారణంగా కొనియాడారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి, పాదం వెంకటేశ్, ముదిరాజ్ లయన్ యూత్ అధ్యక్షులు పిట్టల హరీష్, మడిగెల మల్లేష్, గట్టు అరుణ్, మానాల మహేందర్, బ్లజపెల్లి భీమయ్యా, ఆముదాల మదుకర్, చింతపండు తిరుపతి, చింత పండు రాజు, గుడ్ల విజయ భాస్కర్, ఎనగందుల ప్రశాంత్, పంచాయితీ కార్యదర్శి జీవన్, మ్యాడవరం ప్రశాంత్, విజయ్ పాల్గొన్నారు.

## కోర్సుల శిక్షణనిచ్చే మహిళలకు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 30 :** నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పనిచేయడానికి మహిళల నుండి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు పర్సనల్ విభాగపతి బి సుదర్శనం ప్రకటనలో పేర్కొన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం-3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు అక్టోబర్ 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

# ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 30 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. ఈ బహుమతులు శ్రీ సాయి జ్యువెలెర్స్ గోదావరిఖని వారి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బతుకమ్మ పేర్చిన ప్రతి ఆడపడుచుకి లక్కీ డ్రా కూపన్లు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులుగా మొదటి బహుమతి గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ, రెండవ బహుమతి అర గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ, మూడవ బహుమతి తులం వెండి బతుకమ్మ విజేతలను దసరా రోజు కల్వచర్లలోని వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేస్తారు.అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ప్రతిభ, భక్తి, ఆనందానికి ప్రతీక బతుకమ్మ.ప్రతి ఇంటిలో సాంప్రదాయాలను నిలబెట్టే ఈ పండుగను ఘనంగా జరపడం మన అందరి బాధ్యత. లయన్స్ క్లబ్ మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకువెళ్తుంది అని పేర్కొన్నారు.మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంప్రదాయాలకు అద్దం పట్టే అద్భుతమైన పండుగ. మహిళలంతా ఐక్యతగా, ఆనందంగా జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతిని నిలబెడు తుంది. ఇటువంటి కార్యక్రమాలను శ్రీ సాయి జ్యువెలెర్స్ వారి సహకారంతో లయన్స్ క్లబ్ వంటి సంస్థలు ముందుకు వచ్చి సాంస్కృతిక,సామాజిక కార్యక్రమాలకు అండగా నిలవడం గ్రామానికి గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్లకు ప్రభుత్వం భరోసా

## -నేడు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 30 :** వయోవృద్ధుల సంక్షేమంలో దేశానికి దిక్సూచిగా నిలుస్తున్న తెలంగాణ సర్కారు వయో వృద్ధులకు భరోసా కల్పించేందుకు వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2011గురించి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన ప్రయోజనకర సవరణలను సీనియర్ సిటీజన్స్ సమాచారం కోసం తెలిపారు..రాష్ట్రంలోని వయోవృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు దేశంలో ఎక్కడాలేనివిధంగా తెలంగాణ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్స్ చట్టం-2011లో పలు ప్రయోజనకర కీలక సవరణలను ఇలా వివరించారు. సంరక్షణను పట్టించుకోని తమ పిల్లల నుంచి ఇప్పటి వరకు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తులనే తీసుకొనే అవకాశం ఉండగా, తాజాగా ఇకపై రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులనూ తిరిగి తమ పేరిట బదలాయించుకునేలా చట్టాన్ని సవరించింది.అదీగాక ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసి,ఆర్డీవోలకు అధికారాలను కట్టబెట్టింది.గతంలో తల్లిదండ్రులు, వృద్ధుల మెయింటెనెన్స్ ట్రిబ్యునల్‌లోనే ఆస్తుల బదాలయింపు అంశం కూడా ఉండేది.ఆర్డీవోలైన ట్రిబ్యునల్ చైర్మన్‌లు ఫిర్యాదులను స్వీకరించేవారు.అక్కడ న్యాయం జరగకపోతే అప్పిలేట్ అధికారి అయిన కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకొనే అవకాశం ఉన్నది.ప్రస్తుతం ఆర్డీవో వద్ద మెయింటెనెన్స్ ఫిర్యాదులను మాత్రమే స్వీకరిస్తున్నారు.ఆస్తుల బదలాయింపు అంశాన్ని పరిష్కరించే బాధ్యతను కలెక్టర్‌కు ఉంది.జీవన భృతిని పెంచాలని కోరుతూ తల్లిదండ్రులు, వృద్ధులు తిరిగి ట్రిబ్యునల్‌లను ఆశ్రయించవచ్చు.అప్పిలేట్ అధికారి కలెక్టర్,ట్రిబ్యునల్ అధికారులైన ఆర్డీవోలు పోలీసులకు ఉత్తర్వులను జారీ చేసి ట్రిబ్యునల్ తీర్పును అమలు చేస్తారు. తెలంగాణ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్స్ చట్టం-2011 ప్రకారం తల్లిదండ్రులు, వృద్ధులను నిరాదరణకు గురి చేసినా, జీవన భృతి కల్పించని పిల్లల నుంచి గిఫ్ట్‌గా రాసిచ్చిన ఆస్తులను మాత్రమే ఇప్పటివరకు వెనక్కి తీసుకొనే అవకాశం ఉన్నది. కానీ ప్రస్తుతం ఆ గిఫ్ట్ డీడ్ ఆస్తులతో పాటు, రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులను కూడా వెనక్కి తీసుకొనేలా చట్టాన్ని ప్రభుత్వం సవరించింది.ఇప్పటి వరకు ట్రిబ్యునల్‌లో దాఖలైన ఫిర్యాదుల పరిష్కారానికి గతంలో నిర్ణీత కాలపరిమితి లేదు.ప్రస్తుతం 90 రోజుల్లోగా పరిష్కరించాలి.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మరో 30 రోజులు పొడగించవచ్చు.నిజా నిజాల నిర్ధారణకు సదరు ఫిర్యాదును ఆర్డీవోకు పంపించాలి. కలెక్టర్ ఉత్తర్వులు అందిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరిపి 60 రోజుల్లోగా ఆర్డీవో తన నివేదిక కలెక్టర్‌కు అందజేయాల్సి ఉంటుంది. వృద్ధులను వేధింపులను గురిచేస్తున్న వారిలో కొడుకులు 60 శాతం, కోడళ్లు 26 శాతం, కూతుళ్లు 14 శాతం ఉన్నారు.ఈ నేపథ్యంలోనే వృద్ధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది.రాష్ట్రంలో వయోవృద్ధులైన తల్లిదండ్రులను వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నారు.ఆస్తి లాక్కొని తల్లిదండ్రులను గెంటేస్తున్న వారున్నారు.తిండి పెట్టకుండా నరకం చూపించిన కొడుకులున్నారు.సూటిపోటి మాటలతో క్షోభకు గురిచేసినవారున్నారు.లిఅంత్యక్రియలకు కూడా రాని కఠినాత్ములున్నారు.



**వేధిస్తే చర్యలు తప్పవు..**

వృద్ధులు సంతోషకరమైన జీవనాన్ని గడిపేందుకు కావాల్సిన చర్యలన్నీ ప్రభుత్వం చేపడుతు, వృద్ధుల భద్రత, సంక్షేమం,హకుల పరిరక్షణకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నదని,తల్లిదండ్రులను నిరాదరిస్తే ఉద్యోగుల వేతనాల్లోంచి 10 శాతం తల్లిదండ్రులకు చెల్లించేలా త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల మా అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్ వివరించారు.తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్స్ వయోవృద్ధులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తున్నారు.వృద్ధుల సంక్షేమానికి టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు వినతిపై ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అనేక పకడ్బందీ చర్యలు చేపట్టిందని, వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు వృద్ధులను ప్రేమతో చూడాలని, వృద్ధులను ఇబ్బందికి గురి చేసిన వారు చట్టపరమైన చర్యలకు గురవుతారని హరి ఆశోక్ కుమార్ సూచిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల డివిజన్ ఆర్డీవో పులి మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్‌పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్‌లు వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తుండడంతో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను నెంబర్ వన్‌గా నిలిచింది.

**చట్టంపై అవగాహన సదస్సులు....**

జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లో వయోవృద్ధుల సంరక్షణ చట్టము..తాజాగా సవరణలు అంశంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రధాన వక్తగా వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై జిల్లా ,డివిజన్,మండలాల్లో గ్రామాల్లోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు వివిధ ప్రజా,సామాజిక సంఘాల వారికి,ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,బొల్లం విజయ్,ఎం.డి.యాకూబ్, ఆర్గనైసింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు బి.కరుణ,రాజ్ గోపాల్ చారి, దేవేందర్,నారాయణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివా నందం,కార్యదర్శి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు సైఫోద్దీన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజు, కార్యదర్శి మానాల కిషన్,ధర్మపురి అధ్యక్షుడు కె .గంగాధర్,సారంగపూర్ అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి,రాయికల్ అధ్యక్షుడు సాయన్న, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజ్,జిల్లా ప్రతినిధులు ఉప్పుగల్ల మురళి,మానాల కిషన్,వై.వేణు గోపాల్ రావ్, నర్సయ్య,ఎం.డి. యాకూబ్,సయ్యద్ యూసుఫ్,ఎం.డి. ఎక్బాల్,కొండాపూర్ యాకూబ్ హుస్సేన్,,చిలుక గంగారాం, బొబ్బాటి కరుణ,విజయ లక్ష్మి,తదితరులు వయోవృద్ధులకు సేవలు అందిస్తున్నారు.

**వృద్ధుల సంరక్షణకు చర్యలు...**

**హరి ఆశోక్ కుమార్,జిల్లా అధ్యక్షుడు,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా.**



జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్‌లు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్నారు. తమ సంఘ వినతిపై ప్రభుత్వము కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమము ఊరట నిచ్చేలా ఉంది.సెక్షన్ 21 ప్రకారం వయోధికుల ప్రాణాలకు, ఆస్తులకు,వేధింపుల నుంచి పోలీసు శాఖ రక్షణ కల్పించాలని ,ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో పురుష వయోవృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఇవ్వాలని,జిల్లాల్లో,రాజధాని లో మా సంఘ భవనాలకు ప్రభుత్వ స్థలం ,నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాము.కేంద్ర ప్రభుత్వం 2019 లో వయో వృద్ధుల చట్టంలో చేసిన సవరణలకు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు పార్టీల కతీతంగా ప్రయత్నించాలి.పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి కేంద్రం మినహాయించాలి.

**తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే.**

**-జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్**



వయోవృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదే. విస్మరిస్తే వారు శిక్షార్హులే.వయోవృద్ధుల కేసులు సత్వరం పరిష్కరిస్తున్నాము.జిల్లా సీనియర్ సిటీజేన్స్ సంఘ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ వృద్ధులు నిరాదరణకు,వేధింపులకు గురైతే వెంటనే ట్రిబ్యునల్ లో కేసులు దాఖలు చేయిస్తున్నారు. పలు కేసుల్లో మా దగ్గరకు రాక ముందే కౌన్సెలింగ్ చేస్తూ పరిష్కారం చేస్తున్నందుకు వారికి అభినందనలు.కన్నవారిని నిరాదరిస్తే 6నెలల జైలు శిక్ష,జరిమానా విధించే వీలుంది.

# నేటి నుండి మూడు రోజులు దుర్గాష్టమి, మహార్నవమి,విజయ దశమి (దసరా)



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 30 :** ఈ బుధవారం నుండి దుర్గాష్టమి మహార్నవమి తోపాటు విజయదశమి నిర్వహించానున్నారు.

**దుర్గాష్టమి**

ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులనూ దసరా లేక దేవీ నవరాత్రులు అంటారు.ఈ తొమ్మిది రోజుల్లో చివరి మూడురోజులు దుర్గాష్టమి,మహర్నవమి,విజయదశమి. విద్యార్థులు పుస్తకపూజ,శ్రామికులు పనిముట్లపూజ,క్షత్రియులు ఆయుధ పూజ చేసి అమ్మవారి కృపకు పాత్రులు అవుతారు.దేవి మహిషాసురమర్దనిగా రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించిన స్ఫూర్తితో , పూర్వం రాజులు ఈ శుభముహూర్తాన్నే దండయాత్రలకు ఎంచుకొనే వారని పురాణాల్లో చెప్పబడింది.కొన్ని ప్రాంతాలలో దసరాకు ఒక వేడుకగా బొమ్మల కొలువు పెట్టే ఆచారం ఉంది.

**దుర్గాష్టమి**

దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని , అందువల్ల లోహపరికరాలని పూజించే ఆనవాయితి వచ్చింది అని చెప్తారు.ఇక దుర్గ అంటే ? దుర్గమైనది దుర్గ.దుర్గతులను తొలగించేది దుర్గ.ఈమె దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. "దుర్గలోని 'దుర్' అంటే దుఃఖం , దుర్భిక్షం , దుర్వ్యసనం , దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది",అని దైవజ్ఞులు వివరణ చెప్తూ ఉంటారు.ఈమె ఆరాధనవల్ల దుష్టశక్తులు ,భూత,ప్రేత,పిశాచ, రక్కసుల బాధలు దరిచేరవు,చేరలేవు. అందువల్లనే మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను,తదుపరి మూడురోజులు లక్ష్మిరూపాన్ని ఆరాధించి సిరిసంపదలను,చివరి మూడురోజులు సరస్వతిరూపాన్ని ఆరాధించి జ్ఞానాన్ని , ఆక్రమంలో ఈ నవరాత్రులలో ఆతల్లిని ఆరాధించి తగు ఫలితాలు పొంద వచ్చునని పెద్దలు చెప్తుంటారు.ఈరోజు దుర్గసహస్రనామ పారాయణము , 'దుం'అను బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు.ఈ దుర్గాష్టమి మంగళవారంతో కలిసిన మరింత శ్రేష్టము అని అంటారు.

**మహర్నవమి**

మానవకోటిని పునీతులను చేయుటకు భగీరదుడు గంగను భువినుండి దివికి తెచ్చినది ఈనాడే. ఇక ఈ నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనదిగా ఈ నవమి తిధిని గూర్చి చెప్పుటలో ఆంతర్యం ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కావున 'సిద్ధదా' అని నవమికి పేరు.దేవి ఉపాసకులు అంతవరకు వారు చేసిన జపసంఖ్య ఆధారంగా హొమాలుచేస్తూ ఉంటారు. అలా వ్రతసమాప్తి గావించిన వారికి సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగును.ఇక క్షత్రియులు, కార్మికులు , వాహన యజమానులు,ఇతర కులవృత్తులవారు అందరూ ఆయుధపూజ నిర్వహిస్తారు.

**విజయదశమి**

దేవదానవులు పాలసముద్రమును మధించినప్పుడు అమృతం జనించిన శుభముహూర్తదినం ఈ విజయదశమి రోజే అని తెలియజేయబడింది. 'శ్రవణా' నక్షత్రంతో కలసిన ఆశ్వీయుజ దశమికి 'విజయా' అనే సంకేతమున్నది. అందుకనే దీనికి 'విజయదశమి' అనుపేరు వచ్చినది.ఏపనైనా తిధి , వారము,తారాబలము,గ్రహబలము , ముహూర్తము మున్నగునవి విచారించకుండా,విజయదశమినాడు చేపట్టినచో ఆ కార్యమున విజయము తథ్యము.చతుర్వర్గ చింతామణి' అనే ఉద్గ్రంధము ఆశ్వీయుజ శుక్ల దశమినాటి నక్షత్రోదయ వేళనే విజయం అని తెలిపియున్నది. ఈ పవిత్ర సమయము సకల వాంచితార్థ సాధకమైనదని గురువాక్యము. 'శమీపూజ' చేసుకునే ఈరోజు మరింత ముఖ్యమైనది.శమీవృక్షమంటే 'జమ్మిచెట్టు'.అజ్ఞాతవాసమందున్న పాండవులు వారివారి ఆయుధములను , వస్త్రములను శమీవృక్షముపై దాచి వుంచారు.అజ్ఞాతవాసము పూర్తి అవగానే ఆ వృక్ష రూపమును పూజించి ప్రార్థించి,తిరిగి ఆయుధాలను వస్త్రములను పొంది,శమీవృక్ష రుపమున ఉన్న 'అపరాజితా' దేవి ఆశీస్సులు పొంది,కౌరవులపై విజయము సాధించినారు.శ్రీరాముడు ఈ విజయదశమి రోజున ఈ 'అపరాజితా' దేవిని పూజించి,రావణుని సహరించి , విజయము పొందినాడు.తెలంగాణా ప్రాంతమందు శమీపూజ అనంతరం 'పాలపిట్ట' ను చూచే ఆచారం కూడా ఉన్నది.ఇలా అందరూ నవరాత్రులు జరుపుకుని,విజయదశమి రోజు సాయంత్రం నక్షత్ర దర్శన విజయ సమయాన శమీవృక్షం (జమ్మిచెట్టు) వద్దగల అపరాజితాదేవిని పూజించి , ఈ క్రింద ఇచ్చిన శ్లోకం స్మరిస్తూ చెట్టుకు ప్రదక్షణలుచేస్తారు.

**శ్లో" శమీ శమయతే పాపం**
**శమీశత్రు నివారిణీ**
**అర్జునస్య ధనుర్ధారీ రామస్య**
**ప్రియదర్శినీ**

పైశ్లోకము వ్రాసుకున్న చీటీలు అందరూ ఆ చెట్టు కొమ్మలకు తగిలిస్తారు. ఇలా చేయుటవల్ల అమ్మవారి కృపతో పాటు , శనిదోష నివారణ కూడా జరుగుతుందని ప్రతీతి.